
# వర్ధిల్లు వెయ్యేళ్లు

## డాక్టర్ పులిపాటి, పద్మప్రియల వివాహ మహోత్సవ సంబురం



వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో

ఆర్యవైశ్యల ఆణిముత్యం

ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టి, విద్యను అభ్యసించే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ.. కష్టం ఉన్నచోట ఆ కష్టానికి తీర్చే మానవ రూపంలో ఉన్న దేవుడు అని, నిరుపేదల మోములో వెలుగులు నింపుతూ.. లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసి సమాజంలో సామాజిక తత్వవేత్తగా.. నిగర్వీగా..సౌమ్యుడుగా, రాజకీయనేతగా, విద్యావేత్తగా, స్వచ్ఛంద సేవా తత్పరుడిగా, సేవా సంస్థల పేరుతో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ..రాజకీయ, సామాజిక ఆర్థిక రంగాలలో ఏమాత్రం తీసిపోని వారు ఉన్నారంటే వారే మన తెలంగాణ ముద్దుబిడ్డ.. ఇంతకు వారెవరో చెప్పనే లేదు కదు.. ఇంకెవరండి... మన డాక్టర్ పులిపాటి ప్రసాదే... నిరుపేద విద్యార్థుల మోముల్లో విద్యా కుసుమాలు పూయించిన మహోన్నత వ్యక్తి మన పులిపాటి.. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కూడా ఈయనే.. ఇహ పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించాలని భావించే వ్యక్తిగా అన్నార్థులు తమ సహాయార్థం కోసం వచ్చిన వారికి అండగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో అన్నగా... డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిలుస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతకీ పులిపాటి ప్రసాద్ గురించి ప్రస్తావన ఎందుకు వస్తుందనే కదా మీ సందేహం. శుక్రవారం తన వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా ఖమ్మం పురవీధులన్నీ సామాజిక సేవలలో.. అన్నదానాలు... పండ్లు పంపిణీ.. రక్త దాన కార్యక్రమాలు, ఇతర వినోద కార్యక్రమాలు అంబరానంటాయి. డాక్టర్ పులిపాటి ప్రసాద్ – పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనకదుర్గ మాత ఆశీర్వచన దర్శనం కోసం వెళ్లగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆత్మీయులు, అభిమానులు ఆయన వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు సైతం తమ చైర్మన్, తమ విద్య సంస్థల అధినేత వెయ్యేళ్ళు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు.. సామాజిక సేవల సందర్భాన్ని విద్యార్థులు కనులారా వీక్షించి.. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్ లో ముమ్మరం చేయాలని తమ విద్యారంగం పట్ల ఉన్నత ప్రమాణాలతో తమను అభివృద్ధి వైపు నడిపించే విధంగా కృషి చేయాలని తమ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియలు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని విద్యార్థులు సైతం భగవంతుని కోరుకున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గల పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో తన అభిమానులు, విద్యార్థులు, ఉద్యోగ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి తన బాస్ చల్లంగా ఉండాలంటూ ఆశీర్వచనాలు దీవెనలు. ప్రార్థనలతో పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణం మురిసి పోయింది.

పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత ఖమ్మం పుర సమితి, మహాత్మా గాంధీ ఫౌండేషన్, ఖమ్మం పౌరసమితి ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి.

ఉదయం 8.30 నిమిషములకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజలు జరిగి ఆశీర్వచనం పొంది కనకదుర్గా మాతా దీవెనలకోసం పయనమయ్యారు.

ఉదయం 9.30 నిమిషమూలకు మామిళ్లగూడెం వినాయక ఆలయం లో ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు. 11.10 డా పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు గల మాతృశ్రీ, కావ్యా హాస్పిటల్ ప్రాంగణంలో గల పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేశారు..

11.45నిమిషములకు పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు పౌరసమితి మహాత్మాగాంధీ పౌండేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేయించడం జరిగింది దానికి అధిథులుగా కూరాకుల నాగభూషణం సతీమణి తో ఆశీస్సులు అందించడం జరిగినది కొంకిమళ్ళ మృత్యుం జయరావు, కొదుమూరు మోహన్‌రావు వాసవి క్లబ్ మామిల్లగూడెం అధ్యక్షులు పుల్లారావు ఆర్యవైశ్య సంఘం కొదుమూరు భద్రయ్య, చెలపాటి నరసింహారావు, అరవింద కుమార్, కృష్ణ ప్రసాద్, ఐలయ్య తదితరులు హాజరయ్యారు. 12.50 నిమిషములకు ముస్తఫా నగర్ నందు గల దుర్గాభవాని వృధశ్రమం నందు పోతినేని వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు జానిపాషా చక్రవర్తి , కాసిం ,బి ఫార్మసి ప్రిన్సిపాల్ రామకృష్ణ,పారామెడికల్ ప్రిన్సిపాల్ ప్రతాప్, బీఎస్సీ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్వేత మరియు పులిపాటి విద్యాసమస్థల నాన్ టీచింగ్ టీచింగ్ బృందం హాజరయ్యారు.

3.00 గంటలకు నిరుపేదలకు వస్త్ర దానం, సాయంత్రం 5 గంటలకు పులిపాటి గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూట్ అడ్మిన్ ఆఫీసర్ నీరజ, ఇంచార్జ్ ప్రవణ్య ,చైతన్య ,మై హెూమ్ గోల్డ్ హాస్టల్ నందు విద్యార్థులకు అంత్యాక్షరి , ఆటల పోటీలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేయించి విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటుచేశారు.

### పురస్కారాలు, అవార్డులు..డాక్టర్ పులిపాటికి అవార్డుల పంట

ఇటీవల ఈసామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురస్కారం నటుడు. రచయిత తనికెళ్ళ భరణి, ప్లే బ్యాక్ వాద్యతలు చేపట్టడం వాటి రాజకీయాల్లో సింగర్ మంగ్లీ రికార్డ్ హెరీల్డింగ్ మౌంటెనీట్ కజావర్ పూర్ణ పాల్గొన్నారు.



### సేవలకు ఉత్తమ పురాస్కారాలెన్నో.

కరోనా మహన్నది ప్రపంచాన్ని వణికించిన సమయంలో చ్యాక్ పులిపాటి ప్రసాద్ తెగువ మారి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది నుంచి సరుపేద ప్రజానీకానికి 18 లక్షలను వచ్చింది నిత్యావన విస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తను సర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 71 నుండి నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి రాయితీ విధానం మేర ఫీజులను తగ్గించరం. మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొామనాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్వారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన సన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యరు రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి వైనన్ గా విద్యార నియమించింది. క్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ ఎంపిక వేయగా ఖమ్మం జిల్లాలో గురుతర బాధ్యతను మోసే అవకాటు వారు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది.

### దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయంలోనే గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం డాక్టర్. పులిపాటి

సందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో ఎన్టీఆర్ యువ సేవ సంఘం లో పని చేసి అత్యుత్తమ ఫలితాలు మన పులిపాటికి దక్కాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి పేషీలో ఉన్న ఎన్టీఆర్ భద్రతా మండలికి చైర్మెన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి ప్రసాద్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. శాసనసభ స్పీకర్ చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.